భక్తుల సౌకర్యాలకు మేల్‌శాంతి సమాజం కృషి

ఏబీఏపీ జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 3 : శబరిమలలో భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేందుకు మేల్‌శాంతి సమాజం, అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ కృషి చేస్తుందని, ఈ నెల 14న కేరళలో నారాయణతోడ్‌లో ఏబీఏపీ ఆధ్వర్యంలో నిర్మించిన అన్నదాన మందిరాన్ని ప్రారంభిస్తామని జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్‌రావు, ఏపీ, తెలంగాణ కో–ఆర్డినేటర్ రాచర్ల రమేశ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలో ఏబీఏపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజ్‌కిరణ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 3న నిర్వహించనున్న అయ్యాస్వాముల సామూహిక పడిపూజ, కోటి పుష్పార్చన వాల్ పోస్టర్, అన్నదాన మందిరం బ్రోచర్ విడుదల చేశారు. 43 మంది మేల్‌శాంతులు శబరిమల పవిత్రతను పెంచడానికి ధర్మప్రచారం చేస్తామన్నారు. అయ్యప్ప ధర్మ తత్వాన్ని దిశ దిశల ప్రచారం చేసి ప్రజలు, అయ్యప్ప భక్తుల్లో ఆధ్యాత్మికతను పెంపొందిస్తామన్నారు. ఏబీఏపీ ఆధ్వర్యంలో నారాయణ తోడ్‌లో అన్నదాన మందిరం నిర్మిస్తామని, ఈ నెల 14న ప్రారంభిస్తామని పేర్కొన్నారు. శబరిమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలకు 17 ఆధ్యాత్మిక సంస్థలు పలు డిమాండ్లు కేరళ ప్రభుత్వం ముందుంచడం జరిగిందన్నారు. మంచిర్యాల బాలుర హైస్కూల్ మైదానంలో డిసెంబర్ 3న ఏబీఏపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చుంచు రాజ్‌కిరణ్, గజ్జెల్లి రాజమల్లు, పనగట్ల రవి, ఉడెం వెంకటేశ్వర్లు 18వ పడి దీక్ష సందర్భంగా అయ్యప్ప స్వాముల సామూహిక పడిపూజ, అయ్యప్ప స్వాముల మహాసంగమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ పదునెట్టాంబడి పడి పూజ శబరిమల మాళికాపురోత్తమ ఆలయ మేల్‌శాంతి తిరువేణి మురళీ నంబూద్రిచే జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఏబీఏపీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొండు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి ఎల్కా సంతోష్, కోశాధికారి బద్దు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు ఒడ్నాల రవీందర్, పీఆర్‌వో భాస్కర్ల రాజేశం, కార్యవర్గ సభ్యులు బొలిసెట్టి లక్ష్మణ్, బేతి సత్యం, రఘు, సిరిపురం రాజేశం పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఏబీఏపీ జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్

రోడ్డుకు ఆనుకుని వేసుకున్న కూరగాయల వ్యాపారులు

దుకాణాలకు అడ్డంగా సంతలో వ్యాపారులు

సంత.. చింత..

- సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్న వారసంత
- యేటా రూ.3 లక్షలకుపైగా కాంట్రాక్టర్ పన్ను వసూలు
- సౌకర్యాలు కల్పించడంలో మున్సిపాలిటీ విఫలం

లక్షెట్టిపేట, నవంబర్ 3 : లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని ఊత్కూర్‌లో ప్రతి గురువారం నిర్వహించే వారసంతలో సౌకర్యాలు లేక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. యేటా సుమారు రూ.3 లక్షలకు పైగా ఈ సంత వేలం పాటలో వ్యాపారి కాంట్రాక్టు దక్కించుకుంటాడు. ఒక్కో దుకాణానికి రూ.5 నుంచి రూ.30 వరకు వ్యాపారుల నుండి రుసుం వసూలు చేస్తుంటాడు. కనీసం వ్యాపారులకు సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు అవస్థలు పడుతున్నారు. సంత జాతీయ రహదారికి ఆనుకుని ఉండడటంతో రోడ్డు పైనే వ్యాపారులు బండ్లు, దుకాణాలు పెట్టుకుని వ్యాపారాలు సాగిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భారీ వాహనాలు కూడా వెళ్తుంటాయి. గతంలో చాలా సార్లు ప్రమాదాలు కూడా సంభవించాయి. సంతకు వచ్చిన వినియోగదారులకు కనీసం బైక్ పార్కు చేసుకునేందుకు కూడా వీలు లేకుండా ఉంది. రోడ్డు పైనే విచ్చల విడిగా వాహనాలు పెట్టి కొనుగోలు పూర్తి చేసుకుని వెళ్లాల్సి వస్తుంది. ఈ సంతలో యేటా సుమారు రూ.1.50 లక్షల మేరకు వేలం పాటలో కాంట్రాక్టు దక్కించుకుంటారు. దక్కించుకున్న కాంట్రాక్టరు విడతలవారీగా సొమ్మును మున్సిపాలిటీకి అప్పగిస్తారు. మున్సిపాలిటీ నుంచి సంతలో ఉన్న వ్యాపారులకు దుకాణం మార్కింగ్‌తోపాటు నీటి సదుపాయం, మూత్రశాలలు శానిటేషన్ సమకూర్చాలి. కానీ.. ఎవరూ కూడా ఇటుగా చూడకపోవడం ఇష్టారీతిలో వ్యాపారాలు పెట్టుకోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ఇప్పటికైనా స్పందించి సంతలో సౌకర్యాలు కల్పించడంతోపాటు సమస్యలు లేకుండా చేయాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

ఇబ్బంది లేకుండా చూస్తాం..

సంతలో అన్ని వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. రోడ్డుకు ఆనుకుని దుకాణాలు వేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కనుక వాటిని తొలగించి రోడ్డుకు దూరంగా వేసి మార్కింగ్ చేపడుతాం. వచ్చే వారం నుంచి సంతలో సమస్యలు లేకుండా పనులు చేపడుతాం.

- రాజశేఖర్, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్, లక్షెట్టిపేట.

టీడీపీ సభ్యత్వ నమోదు

శ్రీరాంపూర్, నవంబర్ 3 : స్థానిక టీడీపీ కార్యాలయంలో మంచిర్యాల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి సంజయ్‌కుమార్, పెద్దపల్లి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తళారి రాజు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యమంలో టీడీపీ నాయకులు గరిగంటి రాజయ్య, ఆవుల సుధాకర్, సోమ రఘుపతి, కే రాజు, మిడిదొడ్డి మొండయ్య, వడ్లకొండ వెంకన్న, బొజ్జ రవి, సంకూరి భూమయ్య పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన జీఎం సూర్యనారాయణ

శ్రీరాంపూర్, నవంబర్ 3 : శ్రీరాంపూర్ డివిజన్ జీఎంగా ఎల్‌వీ సూర్యనారాయణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఆర్జీ–2 ఏరియా జీఎంగా సేవలందించి శ్రీరాంపూర్‌కు బదిలీపై వచ్చారు. జీఎంకు ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం అరవిందరావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీధర్, పీవో ఏవీ రెడ్డి, ఏజెంట్లు రావుడు, శ్రీధర్, డీవైజీఎం చిరంజీవులు ఆనంద్‌కుమార్, డీవైసీఎంవో డాక్టర్ రమేష్‌బాబు, చంద్రలింగం, సర్వే ఆఫీసర్ వెంకటేశం, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జీఎం

శ్రీరాంపూర్ ఏరియా జీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతన కమిటీ ఎన్నిక

దండేపల్లి, నవంబర్ 3: ఆదివాసీ నాయక్‌పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా సాదం బాపు, మండల అధ్యక్షుడిగా ఏదుల రమేష్, ఉపాధ్యాక్షుడిగా మైనేని కిష్టయ్య, మద్దికుంట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తత్ర అర్జున్, సాంస్కృతిక కార్యదర్శిగా సాదం జాడి, కల్లెడ నర్సయ్య, ప్రచార కార్యదర్శి ముడితె రమేష్, మద్దికుంట బాపు, ముడితె మల్లయ్య, సలహాదారులుగా ఎన్నుకున్నారు.

ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి, నవంబర్ 3 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీలో ప్రవేశం కోసం ఈనెల 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్, కో ఆర్డినేటర్ ఏకాంబరం తెలిపారు. ఇప్పటికే పలు విడుతలుగా అడ్మిషన్ ప్రక్రియ పూర్తయిందని, మరోసారి గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

PUBLIC NOTICE

I, hereby issue public notice on behalf of my client by name T. DIVAKAR, S/o. YELLAIAH, age 60 years, Occ. Line Inspector , NPDCL Employee R/o. H. No. 3-4-173/A, Indiranagar, Ramagundam Town and Mandal in peddapalli District. My client name is T. DIVAKAR, S/o. YELLAIAH and same as enter in his service records at the time of obtaining his before retirement, he came to know that the name of his name mentioned as CHATLA DIVAKAR, S/o. YELLAIAH instead of T. DIVAKAR, S/o. YELLAIAH. If anybody as any kind of objection with respect to change above said names contact me with proper document within one week from the date of this notice.
Date: 03-11-2024

Sd/- GOSIKA PRAKASH
ADVOCATE
Godavarikhani, Dist: Peddapalli.

మట్టిని తీసుకొస్తున్న యువతులు

వైభవంగా బులాయి వేడుకలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 3: దీపావళిని పురస్కరించుకుని ఆసిఫాబాద్ మండలంలోని రాజుర గ్రామంలో బులాయి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. దీపావళి పండుగ రోజు ప్రారంభమైన వేడుకలు మూడ్రోజులపాటు నిర్వహించారు. మొదటి రోజు సంప్రదాయబద్ధంగా మట్టిని తెచ్చి బులాయ్, బొండోబా మట్టి ప్రతిమలను తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆఖరి రోజైన శనివారం ప్రతిమలను బతుకమ్మ వలె మధ్యలో ఉంచి యువతులు, మహిళలు ఆడిపాడి ఆదివారం ఉదయం గ్రామంలోని పెద్ద వాగు వద్ద ప్రతిమలను నిమజ్జనం చేశారు.

అమ్మవారి దేవస్థానంలో పూజలు

రెబ్బెన, నవంబర్ 3 : రెబ్బెన మండలంలోని ఇందిరానగర్ శ్రీ కనకదుర్గదేవి స్వయంభూ మహంకాళి దేవస్థానంలో ఆదివారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వినోద్‌స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం ఏర్పాటు చేసారు.

దరఖాస్తుల ఆహ్వానం

రెబ్బెన, నవంబర్ 3 : మండలంలోని గంగాపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న వంట మనిషి, సహాయ వంట మనిషి, నైట్ వాచ్‌మన్ పోస్టుల భర్తీకి మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రెబ్బెన ఎంఈవో వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎన్నుకుంటారని తెలిపారు. అభ్యర్థులు రెబ్బెన మండలానికి చెందిన వారై ఉండాలని, 18 ఏండ్ల నుంచి 45 ఏండ్ల మధ్య వ యస్సు ఉండాలని, సహాయ వంట మనిషి ఎంపిక కోసం ఎడో తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎన్నుకుంటారని తెలిపా రు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 10వ తేదీ లోపు మండల విద్యాధికారి కార్యాలయం(ఎంఆర్సీ)లో అందించాలని సూచించారు.

వాంకిడి, నవంబర్ 3 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్‌కుక్, అటెండర్ పోస్టుల కోసం అర్హులైన మహిళా అభ్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వాంకిడి ఎంఈవో శివచణ్‌కుమార్ కోరారు. అసిస్టెంట్ కుక్ కోసం ఏడో తరగతి, అటెండర్ పోస్టు కోసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 18 నుంచి 45 ఏండ్ల వయస్సు గల మహిళలు ఈ నెల 8 వరకు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో తెలిపారు.

అద్దెకి ఆర్టీసీ బస్సులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 3: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని విహార యాత్రలు, వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను అద్దెకి ఇవ్వనున్నట్లు ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 995922006, 9441596246, 9440464035 లను సంప్రదించాలని కోరారు.

దీక్షకు మద్దతు తెలపండి..

సిర్పూర్(టీ), నవంబర్ 3 : రైతులపై అటవీ అధికారులు చేస్తున్న దౌర్జన్యాలను నిరసిస్తూ సోమవారం నుంచి మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం ఎదుట చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు రైతులు, ప్రజలు మద్దతు తెలిపి నిరాహార దీక్షలో పాల్గొనాలని సిర్పూర్(టీ) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని అటవీ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టబోయే స్థలాన్ని బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షుడు శంకర్, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన గుస్సాడీ ఉత్సవాలు



దండారీ దేవతలకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

సిర్పూర్(యూ), నవంబర్ 3 : ఖాతిగూడ, రాఘుపూర్ గ్రామాల్లో గుస్సాడీ ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. ఆనవాయితీ ప్రకారం దీపావళికి బోగి పండుగతో గుస్సాడీ ప్రక్రియ ప్రారంభించిన ఆదివాసులు ఆదివారం కోలబోడి పూజలతో గుస్సాడీ ఉత్సవాలను ముగించారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

సిర్పూర్(టీ), నవంబర్ 3 : వెంపల్లి గ్రామ సమీపంలో గల ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందగా, మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ కమలాకర్ వివరాల ప్రకారం.. కెరమెరి మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ శంకర్(50) మండలంలోని హుడ్కులీ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద నెల రోజుల నుంచి విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయం విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. సిర్పూర్(టీ) మండల కేంద్రానికి చెందిన నిఖిల్ తన స్నేహితుడు పారిగాం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌లు కాగజ్‌నగర్ వైపు నుంచి సిర్పూర్(టీ)కి ద్విచక్రవాహనంపై వేగంగా వస్తున్న క్రమంలో ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొట్టడంతో హెడ్ కానిస్టేబుల్ శంకర్‌తోపాటు ఇద్దరు యువకులు కిందపడ్డారు. గమనించిన స్థానికులు ముగ్గురిని కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. హెడ్ కానిస్టేబుల్ శంకర్ తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందాడు. మరో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కమలాకర్ పేర్కొన్నారు.

నివాళులర్పించిన జిల్లా ఎస్పీ

కెరమెరి, నవంబర్ 3: జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ శంకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శంకర్ మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో సిర్పూర్(టీ) మండలం హుడికిలి చెక్ పోస్ట్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం విధులకు వెళ్తుండగా వేంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతదేహన్ని స్వగ్రామమైన కెరమెరి మండలంలోని దేవాపూర్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు కానిస్టేబుల్ శంకర్ మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, పోలీస్ శాఖ నుంచి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) పెద్దన్న, వాంకిడి సీఐ సత్యనారాయణ, ఆర్.ఎస్.ఐ లవన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ డీ.వీ శ్రీనివాసరావు

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

చెన్నూర్/మందమర్రి, నవంబర్ 3: బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రాజా రమేశ్ తండ్రి రాజలింగు ఇటీవల మృతి చెందాడు. నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని రాజా రమేశ్ స్వగృహంలో రాజలింగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు వాల శ్రీనివాస్‌రావు, చెన్నూర్ మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, కోటపల్లి సింగల్ విండో వైస్ చైర్మన్ వాల వెంకటేశ్వర్‌రావు, డైరెక్టర్ మానిశెట్టి మల్లయ్య, కోటపల్లి మండల యువజన అధ్యక్షుడు విద్యాసాగర్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆసంపెల్లి సంపత్, నాయకులు కలకుంట్ల తిరుపతి రావు, ఆసంపెల్లి అనిల్, దుర్గం గంగారాం, మానుమాండ్ల అరుణ్, చకినారపు అజయ్, కొప్పుల రవీందర్, ఎండీ నయాబ్, రేణికుంట్ల శ్రీనివాస్, వెంకటేశ్, ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మైనింగ్‌స్టాఫ్ నాయకులు

మైనింగ్ స్టాఫ్ డిమాండ్లను నెరవేర్చాలి

నస్పూర్, నవంబర్ 3 : మైనింగ్ స్టాఫ్ డిమాండ్లను నెరవేర్చాలని మైనింగ్ స్టాఫ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణిలో ఐఈడీ నాన్స్ ప్రకారం అండర్ మేనేజర్ మేనేజర్ పోస్టులు వంద ఖాళీలు ఉన్నాయని, నోటిఫికేషన్‌లో 20 మాత్రమే ప్రకటించారని మండిపడ్డారు. ప్రమోషన్లను షరతులు లేకుండా ఇవ్వాలని, ఓవర్‌మన్, మైనింగ్ సర్దార్ షార్ట్‌ఫైర్ అలవెన్స్‌లు పెంచాలన్నారు. మైనింగ్ స్టాఫ్ సభ్యులు మెడికల్ అన్‌ఫిట్టైతే సూటబుల్ జాబులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో రీజియన్ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆసీస్, శ్రీనివాస్, వెంకటేశ్, చంద్రశేఖర్, రాజేందర్, సాయి, స్వరూప్, అరుణ్, కుమారస్వామి పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల ఏర్పాటు

మందమర్రి, నవంబర్ 3 : లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో 12 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవలు అందుతున్నాయన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో సేవలను మరింతగా అందిస్తామన్నారు. డిస్టిక్ ఉమెన్ ఎంపవర్మెంట్ కో–ఆర్డినేటర్ లయన్ కొట్ల అనిత, ప్రెసిడెంట్ లయన్ కొక్కుల మధు, సెక్రటరీ లయన్ సోత్కు రత్న జానకి, గౌతం చారి, లయన్ కొక్కుల కేదారి, లయన్ మొగల్ రమేశ్, ఎండీ నిజాం, నోముల ఉపేందర్‌గౌడ్, ఎండీ హఫీస్, చంద్రయ్య, జక్కుల శేఖర్, ఉదయ్ రాజ్, కొమురయ్య, ఎండీ సుకర్, రమేశ్ పాల్గొన్నారు.

రెండో రోజు హోరాహోరీ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 3 : జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో దివంగత వ్యాయామ ఉపాధ్యాయుడు గడిగొపుల సదానందం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలో ఆదివారం రెండో రోజు హోరాహోరీగా కొనసాగాయి. లీగ్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా జట్లు సెమీ ఫైనల్ కి చేరాయి. మధ్యాహ్నం జరిగిన సెమీ ఫైనల్స్ లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా జట్లు పోటీ పడగా.. ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జట్లు పోటీ పడగా.. మహబూబ్ నగర్ జట్టు ఫైనల్ కి చేరుకుంది. ఫైనల్ కి చేరిన జట్లను రాయ్ సెంటర్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉమెన్ రైట్స్ చీఫ్ లింగా రావు, ఆశ్రమ పాఠశాల క్రీడల అధికారి బండ మీనారెడ్డి, వాసవి హైస్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ రూప, కోచ్ లు చునార్కర్ అరవింద్, కనపర్తి రమేశ్, శ్యామల పవన్ కుమార్ , సాగర్, రాకేశ్, తిరుమల్ అభినందించారు

ఫైనల్‌కు ఎంపికైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు

50 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

తాండూర్, నవంబర్ 3 : 50 కిలోల రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన తాండూర్ మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో ఆటోలో కొందరు వ్యక్తులు బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో రెవెన్యూ సిబ్బంది వెళ్లి తనిఖీలు చేయగా 50 కిలోల బియ్యం పట్టుబడ్డాయి. దీనికి సంబంధించి నారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మాదారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

సభ్యత్వ రికవరీ అన్యాయం

- ఏఐటీయూసీపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- సీఐటీయూ, హెచ్‌ఎంఎస్ డిమాండ్

శ్రీరాంపూర్, నవంబర్ 3 : సింగరేణి కార్మికుల అనుమతి లేకుండా వేతనాల నుంచి గుర్తింపు కార్మిక సంఘం రూ.500 సభ్యత్వం రికవరీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. ఏఐటీయూసీ గుడి పేరిట కార్మికుల వేతనాల్లో రూ.500లు పేషీట్ ద్వారా రికవరీ చేయడం అన్యాయమన్నారు. ఏఐటీయూసీ విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్మికులను మెప్పించి సభ్యత్వం తీసుకోవాలి కానీ ఏకపక్షంగా దోపిడీ చేయడం అన్యాయమన్నారు. చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడ్డ ఏఐటీయూసీ, యాజమాన్యం, అధికారులపై 420 క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇది కార్మికులను మోసం చేసినట్లేనని ఆరోపించారు. వాస్తవానికి 1835 కోడ్ మాత్రమే వేతనాల్లో నుంచి రికవరీ చేసే కోడ్ అన్నారు. ఇది చట్ట విరుద్ధమని, దీనిపై లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. యాజమాన్యం, ఏఐటీయూసీ ఒక్కటై దొడ్డిదారిన గుడి నిర్వహణ పేరుతో వేతనాల్లో కోత విధించారని ఆరోపించారు. దీనిపై అధికారులను, ఏఐటీయూసీ నాయకులను కార్మికులు నిలదీయాలని పిలుపునిచ్చారు. వెంటనే కార్మికులకు తిరిగి రూ.500లను వేతనాల్లో కలపాలని లేదంటే సంస్థలో తలెత్తబోయే పారిశ్రామిక సంబంధాలకు భంగం కలిగే అవకాశం ఉందన్నారు. యాజమాన్యం స్పందించి కార్మికులకు తిరిగి రికవరీ చేసిన డబ్బులు వేయాలని కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికే పొలం బాట

హాజీపూర్, నవంబర్ 3 : విద్యుత్ సరఫరాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల రూరల్ ఏడీఈ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుడిపేటలో పొలం బాట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడీఈ హాజరై మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయ మోటర్లకు వినియోగిస్తున్న ఆటో స్టార్టర్లను తొలగించి కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. వ్యవసాయ బావుల వద్ద ప్రమాదాలు జరగకుండా విద్యుత్ వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. ఆయన వెంట హాజీపూర్ విద్యుత్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఈ నెల 11నుంచి జోనల్ స్థాయి క్రీడలు

లక్షెట్టిపేట, నవంబర్ 3 : ఈనెల 11నుంచి 14వ తేదీ నుంచి వరకు పట్టణంలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల గురుకులం మైదానంలో జోనల్ స్థాయి స్పోర్ట్స్‌మీట్–2024 నిర్వహించడం జరుగుతుందని గురుకులం ప్రిన్సిపల్ రమాకళ్యాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈక్రీడల్లో కాళేశ్వరం జోన్ పరిధిలోని పెద్దపల్లి, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల నుంచి సుమారు 1275మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థినీ ఎంపిక

వేమనపల్లి, నవంబర్ 3 : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని నీల్వాయి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని అల్వియా మహివీన్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గిరిధర్ రెడ్డి, పీఈటి దాసరి మల్లేష్ ఆదివారం తెలిపారు. ఈ నెల 2న నిర్మల్ జిల్లాలో జరిగిన జోనల్ స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైందన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో అల్వియా మహివీన్ పాల్గొంటుందన్నారు. విద్యార్థినిని డీఈవో యాదయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా అభినందించారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్

కోటపల్లి, నవంబర్ 3 : సర్వేను పకడ్బందీగా చేయాలని మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్ సూచించారు. మండలంలో జరుగుతున్న సర్వేను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈనెల 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, బాధ్యతగా తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెన్నపురెడ్డి సుధాకర్ రెడ్డి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

హత్యాచారాలకు నిరసనగా బైక్ ర్యాలీ

బెల్లంపల్లి, నవంబర్ 3 : దేశంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలకు నిరసనగా ఆదివారం దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఏఎంసీ నుంచి బజార్ ఏరియా వరకు కొనసాగింది. దళితులపై దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్న జాతులను కాపాడడానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్తీక్, వెంకటేశ్వర్లు, మచ్చయ్య, చైతన్య, రమేష్, నవీన్, బానయ్య, రాజం,రాజు, రాజలింగు, మురళి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

లక్షెట్టిపేట, నవంబర్ 3: పట్టణంలోని గురునానక్ గార్డెన్‌లో 10 జిల్లాల సిక్లిగర్(సిక్కు) కుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేటకు చెందిన సర్దార్ రంజిత్ సింగ్‌ను 10 జిల్లాల(ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపెల్లి, కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట) అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. సందర్భంగా రంజిత్ సింగ్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో 10 జిల్లాల సిక్లిగర్ అధ్యక్షులు, సిక్కు సోదరులు పాల్గొన్నారు.

రేపు క్రీడాకారుల ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, నవంబర్ 3 : ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–19 ఆధ్వర్యంలో ఈనెల 5న ఆసిఫాబాద్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి పుట్ బాల్, హ్యాండ్ బాల్ బాలికల క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బాబురావు తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతూ 19 సంవత్సరాలు వయస్సు నిండిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు బోనఫైడ్, ఆధార్ కార్డుతో అదే రోజు ఉదయం తొమ్మిది గంటలకు పుట్ బాల్ కోచ్ లు రవి, వనిత, పీఈటీ రాకేష్ 99857 89989, 82470 96710 లను సంప్రదించాలని సూచించారు.